## ఏరియా ఆసుపత్రిలో ఒకేరోజు 12 కాన్పులు.. తల్లీబిడ్డలు క్షేమం

### వైద్యులను అభినందించిన కలెక్టర్ జితేష్ పాటిల్, ఎమ్మెల్యే పాయం



**పినపాక, జులై 24 (క్విక్ టు డే న్యూస్) :** మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మొదటిసారిగా ఒకేరోజు 12 కాన్పులు నిర్వహించడం, తల్లి బిడ్డలు క్షేమంగా ఉండడం చాలా సంతోషం కలిగిస్తుందని ఏరియా సూపరిండెంట్ డాక్టర్ సునీల్ మజ్నేకర్ బుధవారం ఒక ప్రకటనలో ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాన్పులు చేయించుకున్న వారిలో ఏడుగురికి ఆపరేషన్లు, ఐదుగురికి సాధారణ కాన్పులు జరిగాయని తెలిపారు. 8 మంది మగ పిల్లలు, నలుగురు ఆడపిల్లలు పుట్టారని వారందరూ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. కాన్పులు అయిన వారందరూ మణుగూరు చుట్టుప్రక్కల ప్రాంతాలైన శివలింగాపురం, పినపాక, కరకగూడెం, అశ్వాపురం, పాల్వంచ, జానంపేట నుండి కాన్పుల కోసం వచ్చిన వారని అన్నారు. ఆసుపత్రి లో కేవలం ఒక గైనకాలజిస్ట్ , ఒక అనస్తాటిస్ట్ డాక్టర్లు మాత్రమే ఉన్నారని, అయితే ఉన్నవారితోనే 12 మందికి కాన్పులు నిర్వహించమని తెలిపారు. వైద్యులు, డాక్టర్ భవాని,డాక్టర్ కృష్ణ ప్రసాద్, నర్సింగ్ ఆఫీసర్ కవిత, లలిత భాయ్, ఓటీ నర్సింగ్ ఆఫీసర్ బేబీ రాణి, కల్పన, లాల్ ఖాన్ లను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ రవిబాబు అభినందించారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించి ఆసుపత్రికి పేరు తీసుకురావాలని కోరారని,.ఇప్పటి వరకు ఏరియా ఆసుపత్రిలో 519 ఆపరేషన్ ద్వారా,697 సాధారణ కాన్పులు మొత్తం 1215 కాన్పులు జరిగాయని ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డా. సునీల్ మజ్నేకర్ తెలిపారు.

# జగన్ రెడ్డి ఢిల్లీ షో.. అట్టర్ ప్లాప్

### -రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏరోజైనా ఇలా చేశారా

### -ఏపీలో ఏదో జరుగుతోందని.. సొంత రాష్ట్రంపై దుష్ప్రచారమా..?

### -జగన్ ఢిల్లీ ధర్నా పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం



**అనంతపురం ప్రతినిధి, జులై 24 (క్విక్ టుడే న్యూస్) :** వైసీపీ అధినేత జగన్ రెడ్డి ఢిల్లీలో చేసిన ధర్నా పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. కేంద్రం నుంచి ఎలా నిధులు తెచ్చుకోవాలని, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తుంటే.. ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిన జగన్ రాష్ట్రంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్ లో ఏపీ నిధులు వస్తాయని ముందే గ్రహించి.. ఆ మంచి పేరు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎక్కడ వస్తుందోనని ఇలా నాటకాలు ఆడుతున్నారన్నారు. జగన్ ఢిల్లీ వచ్చి ఫోటో షూట్ పెట్టి ప్రజలను డైవర్ట్ చేయాలని చూస్తున్నారని విమర్శించారు. వినుకొండలో రషీద్ హత్యను టీడీపీపై నెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎంత విధ్వంసం జరిగిందని.. వ్యవస్థలను నాశనం చేసిన సంఘటనలు గుర్తు లేవా అని దగ్గుపాటి నిలదీశారు. మీ హయాంలో జరిగిన హత్యాకాండ గురించి కనీసం ఎప్పుడైనా స్పందించారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ చిన్న సంఘటన జరిగినా పోలీసులు వెంటనే స్పందిస్తున్నారని.. అదే గత ప్రభుత్వంలో ఏం జరిగిందన్నది అందరికీ తెలుసునన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏరోజైనా ఢిల్లీలో ఇలా చేశావా అని ఎమ్మెల్యే దగ్గుపాటి సూటిగా ప్రశ్నించారు.

# వర్షాకాలం అప్రమత్తంగా ఉండండి

### పరిసరాలు పరిశుభ్రం చేసుకోండి

### మణుగూరు ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ డాక్టర్. సునీల్ మజ్నేకర్



**పినపాక, జూలై 24 (క్విక్ టు డే న్యూస్) :** వర్షాలు కురుస్తున్నందున నీరు నిల్వ ఉండటం, పరిసరాల పరిశుభ్రత లోపించడం, తాగునీరు కలుషితం కావడం వలన వివిధ రకాల వ్యాధులు సంక్రమిస్తాయని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మణుగూరు ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ సునీల్, మజ్నేకర్ తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్యశాఖా సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కీటక జనిత వ్యాధులు, అంటు వ్యాధులకు సంబ%శీ%ధించిన అన్ని రకాల మందులు, వ్యాధి నిర్ధారణ కిట్ లు ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రజలు కూడా సహకరించాలన్నారు. వైద్య అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత లో భాగంగా దోమల ఉత్పత్తిని తగ్గించడానికి, ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూడాలని గుంటలను మట్టితో పూడ్చి వేయాలని, ఇంట్లో, ఇంటి చుట్టు పనికిరాని కూలర్లు, పాత డ్రమ్ములు, వాడని రోళ్ళు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు, సీసాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అలాగే కిటికీలకు, డోర్ లకు మేష్ లు బిగించుకోవాలని నీరు నిల్వ ఉన్న గుంటలలో క్రిమిసంహారక మందులు, కిరోసిన్, వాడిన ఇంజన్ ఆయిల్ లో ము%శీ%చిన గుడ్డ వుండలు (ఆయిల్ బాల్స్) వేయాలి. దీనితో దోమ లార్వాలు, ఆక్సిజన్ అందక చనిపోతాయి. వారానికి ఒక రోజు డ్రైడే గా పాటించి ఇంట్లోని వంట పాత్రలు, నీటి డ్రమ్ములు నీరు నిల్వ ఉంచే ఇతర పాత్రలను ఖాళీ చేసి తోమి ఆరబెట్టి తిరిగి నీరు నిల్వ చేసుకోవాలని కోరారు. అలాగే దోమలు కుట్టకుండా వ్యక్తిగత రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అదే విధంగా తాగే నీరు కలుషితం కావడం ద్వారా అతి సారం, వాంతులు లాంటి వ్యాధులు రావచ్చు అని అన్నారు. వీటిని నివారించడం కోసం తప్పనిసరిగా క్లోరినేషన్ చేసిన లేదా కాచి చల్లార్చి వడపోసిన నీటిని మాత్రమే తాగేందుకు వినియోగించాలని, మల మూత్ర విసర్జన అనంతరం, భోజనానికి ముందు చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని వేడి వేడి ఆహార పదార్థములు భుజించాలని కోరారు. ఆహార పదార్థాలపై మూతలు సరిగా ఉంచాలి. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, రోడ్ల వెంబడి అమ్మే తినుబండారాలు, పానీయాలు తీసుకోకూడదు. వాంతులు, విరేచనాల రూపంలో శరీరము నుంచి, లవణాలు, నీరు బయటకు వెళ్లడం వలన వాటి భర్తీకి వెంటనే ఓఆర్ఎస్ ద్రావణాన్ని గంట గంటకూ తాగించాలని తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల వద్ద, ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా లభిస్తాయని, పైన పేర్కొన్న వ్యాధులు ఏ గ్రామంలోనైనా ఒకే సమయంలో ఎక్కువమందికి ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వైద్యాధికారి లేదా జిల్లాలోని ఎపిడమిక్ సెల్ కు సమాచార%శీ% అందించాలని, ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ సునీల్ మజ్నేకర్ సూచించారు.

## వైసీపీ హయాంలో గాడి తప్పిన శ్మశాన వాటికల నిర్వహణ

### -ఇందుకు ధర్మవరంలోని హిందూ స్మశాన వాటికనే నిదర్శనం

### -ఇక్కడ వర్షపు నీటి సమస్యను పరిష్కరించి.. అభివృద్ధి చేస్తాం

### -మంత్రి సత్యకుమార్‌తో మాట్లాడి హిందూ శ్మశానవాటికకు స్థలం కేటాయిస్తాం : పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు



**రాప్తాడు జులై 24 (క్విక్ టుడే న్యూస్) :** వైసీపీ హయాంలో పరిపాలన గాడి తప్పడమే కాకుండా.. స్మశాన వాటికల నిర్వహణ కూడా సరిగా చేయలేకపోయారని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇందుకు ధర్మవరం హిందూ స్మశాన వాటికనే నిదర్శనమన్నారు. బుధవారం ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలిసి హిందూ స్మశానవాటికను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను చూసి పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉందేంటని అడిగి తెలుసుకున్నారు. వర్షం వస్తే.. స్మశాన వాటిక లోకి వస్తున్న వర్షపు నీరు చేరుతుండటాన్ని శ్రీరామ్ పరిశీలించారు. వెంటనే ఈ వర్షపు నీటిని లింక్ డ్రైనేజ్ ద్వారా కనెక్ట్ చేస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుత్తేదారుడుకు ఇచ్చిన బర్నింగ్ మిషన్ పనులు అర్ధాంతంగా నిలిపివేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో బ్రతికున్న మనుషులకే ఎలాగో విలువ ఇవ్వలేదని.. ఇక చనిపోతే కనీసం వారిని పూడ్చేందుకు కూడా సరైన వసతులు లేకుండా చేశారన్నారు. త్వరలోనే ఈ స్మశాన వాటికలో సమస్యల్ని పరిష్కరించి అభివృద్ధి చేస్తామన్నారు. స్మశాన వాటిక పరిసర ప్రాంతాల్లో చెట్లునాటి పార్కు తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం ఇక్కడ స్థలం చాలా తక్కువగా ఉందని.. అందుకే మంత్రి సత్య కుమార్ తో మాట్లాడి హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించేలా కృషి చేస్తామన్నారు.



# అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన రాహుల్

### జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివ కుమార్, మూదాం శ్రీధర్ పటేల్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 24 (క్విక్ టుడే న్యూస్) :** కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో రక్తహీనత తో చికిత్స పొందుతున్న ఒక మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన రాహుల్ గారి సహకారంతో వారికి కావలసిన ఓ పాజిటివ్ రక్తం సకాలంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ.. యువకులు రక్తదానానికి ముందుకు వచ్చి ఎదుటివారి ప్రాణాలను కాపాడే భాధ్యత తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాతను జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ అభినందించారు. ఈ ఈ కార్యక్రమంలో కేబీఎస్ బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# సామాన్యులకు భారాలు..
# సంపన్నులకు వరాలు



**వి. కృష్ణ మోహన్**
జాతీయ చైర్మన్, కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్ (సీసీజీజీఓఓ) 9182189533, 9440668281
హైదరాబాద్. kmdrdo@gmail.com

**నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామనే పేరుతో, బడ్జెట్ అనేక జిమ్మిక్కులకు పాల్పడింది. ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్‌గా తీసుకువచ్చిన కొత్త పథకం కింద సాధికార రంగంలో కొత్తగా చేరి రూ.లక్ష కన్నా తక్కువ సంపాదిస్తున్న వారికి ఒక నెల వేతనాన్ని ఇస్తామని ప్రకటించింది. అర్హులైన వర్కర్లు గరిష్టంగా రూ.5 వేలను మూడు నెలవారీ వాయిదాల్లో పొందుతారని, అయితే, దీనివల్ల యజమానులు ఎక్కువగా లబ్ది పొందుతారని వివరించారు. రెండేళ్లలో సృష్టించిన ప్రతి అదనపు ఉద్యోగానికి రూ.లక్ష వరకు నెల జీతం వున్న ప్రతి ఒక్క కొత్త ఉద్యోగి వల్ల రూ.72 వేలు చొప్పున, 24 నెలవారీ వాయిదాల్లో యజమానులు లబ్ధి పొందుతారు.**

కనీవినీ ఎరుగని స్థాయికి చేరుకున్న నిరుద్యోగం, అధిక ఆహార ద్రవ్యోల్బణం రేటు, అసాధారణమైన రీతిలో పెరుగుతున్న అసమానతలు, మందగించిన ప్రయివేట్ పెట్టుబడులు వంటి ఆర్థిక వాస్తవికతల నేపథ్యంలో కేంద్ర బడ్జెట్ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడంపై ప్రధానంగా దృష్టి పెట్టాల్సిఉంది. అందుకు భిన్నంగా ప్రస్తుత బడ్జెట్‌లో చేసిన ప్రతిపాదనలు వాటిని కుదించేలా, తిరోగమన ధోరణిలో వున్నాయి. ప్రజలపై మరింత భారాలు మోపేలానే ఈ ప్రతిపాదనలు వున్నాయి. పెట్టుబడులు ఉపాధి కల్పన స్థాయిలను దిగజార్చేలా వున్నాయి.

ప్రభుత్వ రెవెన్యూ ఆదాయాలు 14.5 శాతం మేరకు పెరగగా, వ్యయం మాత్రం కేవలం 5.94 శాతమే పెరిగినట్లు బడ్జెట్ గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఈ రెవిన్యూలను ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఉపయోగించడానికి బదులుగా, జిడిపిలో ఆర్థిక లోటును 5.8 శాతం నుంచి 4.9 శాతానికి తగ్గించడం ద్వారా అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడిదారులను బుజ్జగించడానికి ఉపయోగించారు. బడ్జెట్‌లో అంచనా వేసిన జిడిపి గణాంకాలు సమాచారాన్ని తప్పుగా చూపించడం (డేటా ఫడ్జింగ్) లో మరో ప్రక్రియ. నామమాత్రపు జీడీపీ వృద్ధి 10.5 శాతమని అంచనా వేశారు, కానీ కీలకమైన ద్రవ్యోల్బణ రేటు 3 శాతాన్ని మినహాయించడం ద్వారా వాస్తవిక జీడీపీ 6.5 నుండి 7 శాతం మేరకు వృద్ధి చెందుతుందని అంచనా వేశారు. కీలక ద్రవ్యోల్బణం రేటులో కూడా అధిక ఆహార ద్రవ్యోల్బణం 9.4 శాతాన్ని మినహాయించారు. ఆ రకంగా వాస్తవిక జిడిపి వృద్ధిని ఎక్కువ చేసి చూపించారు.

ప్రభుత్వ వ్యయాన్ని మరింతగా కుదించారు. సబ్సిడీల్లో గణనీయంగా కోత విధించారు. ఎరువుల సబ్సిడీని రూ.24,894 కోట్ల మేరకు కోత విధించారు. ఆహార సబ్సిడీని రూ.7,082 కోట్ల మేరకు కోత పెట్టారు. విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి రంగాలపై వ్యయాలను జిడిపిలో శాతంగా గనక చూసినట్లైతే పెద్దగా మార్పేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్) ను మరింతగా నిర్లక్ష్యం చేస్తూనే వచ్చారు. బడ్జెట్ కేటాయింపులు రూ.86 వేల కోట్లు వున్నా ఇవి 2023 ఆర్థిక సంవత్సరంలో ఖర్చు పెట్టిందానికన్నా తక్కువే. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు మాసాల్లో ఇప్పటికే రూ.41,500 కోట్లు ఖర్చు పెట్టగా, మిగిలిన 8 మాసాల కాలంలో కేవలం రూ.44,500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడానికి వున్నాయి. గ్రామీణ భారతంలో తీవ్రంగా నెలకొన్న నిరుద్యోగ సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి ఇవి ఎంత మాత్రమూ సరిపోవనేది స్పష్టమవుతోంది.

నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామనే పేరుతో, బడ్జెట్ అనేక జిమ్మిక్కులకు పాల్పడింది. ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్‌గా తీసుకువచ్చిన కొత్త పథకం కింద సాధికార రంగంలో కొత్తగా చేరి రూ.లక్ష కన్నా తక్కువ సంపాదిస్తున్న వారికి ఒక నెల వేతనాన్ని ఇస్తామని ప్రకటించింది. అర్హులైన వర్కర్లు గరిష్టంగా రూ.5 వేలను మూడు నెలవారీ వాయిదాల్లో పొందుతారని, అయితే, దీనివల్ల యజమానులు ఎక్కువగా లబ్ది పొందుతారని వివరించారు. రెండేళ్లలో సృష్టించిన ప్రతి అదనపు ఉద్యోగానికి రూ.లక్ష వరకు నెల జీతం వున్న ప్రతి ఒక్క కొత్త ఉద్యోగి వల్ల రూ.72 వేలు చొప్పున, 24 నెలవారీ వాయిదాల్లో యజమానులు లబ్ధి పొందుతారు. ఇటువంటి జిమ్మిక్కుల వల్ల ఉపాధి కల్పన జరగబోదు. గత సంవత్సరాల్లో కార్పొరేట్ రంగం సంపాదించిన భారీ లాభాలు భారీ యంత్రాలు, ఉత్పత్తి రంగాల్లో పెట్టుబడుల రూపంలో కనిపించడం లేదు. ఆర్థిక వ్యవస్థలో నిలకడగా డిమాండ్ లేకపోవడమే ఇందుకు కారణంగా వుంది. దీనివల్ల ప్రజల్లో కొనుగోలు శక్తి బాగా క్షీణించింది.

యువతలో నైపుణ్యాలను పెంపొందించే పథకాలను బడ్జెట్‌లో బాగా ప్రముఖంగా ప్రస్తావించినప్పటికీ వీటివల్ల కూడా తీవ్రంగా వున్న నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు. 2016-2022 ల్లో కేవలం 18 శాతం మంది యువత మాత్రమే నైపుణ్యాల అభివృద్ధి పథకాల ద్వారా శిక్షణ పొంది ఉద్యోగాలు సంపాదించుకున్నారు. మరోసారి ఇక్కడ సుస్పష్టం చేయాల్సిన అంశమేమంటే ఆర్థిక కార్యకలాపాలు విస్తరించకపోతే వృద్ధి చెందలేం.

'సహకార సమాఖ్యవాదం' గురించి చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఇబ్బందులు పడుతున్నాయి. రాష్ట్రాలకు ఆర్థిక సంఘం మంజూరు చేసే నిధులు (పన్నుల ద్వారా వచ్చేది కాకుండా) 2022-23లో రూ.1,72,760 కోట్లు వుండగా, 2023-24 కి వచ్చేసరికి రూ.1,40,429 కోట్లకు పడిపోయాయి. ఈ బడ్జెట్ ఈసారి ఇంకా కుదించబడి, 1,32,378 కోట్లకు చేరుకుంది. మొత్తమ్మీద చూసినట్లైతే, ఈ బడ్జెట్ సంపన్నులను మరింత సంపన్నులుగా చేయడానికి, పేదలను మరింత దుర్భర దారిద్ర్యంలోకి నెట్టడానికి ఉద్దేశించబడింది. దేశంలోని సూపర్ సంపన్నులపై సంపద పన్ను లేదా వారసత్వపు పన్ను విధింపు ప్రతిపాదనను పరిశీలించేందుకు కూడా తిరస్కరించింది. ప్రజలపై పడే పరోక్ష పన్ను భారానికి ఉపశమనం కూడా ఈ బడ్జెట్‌లో లేదు. దేశ ప్రజలు, ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనందున ఈ బడ్జెట్ ప్రతిపాదనలను మార్చి ప్రజా అనుకూల విధానాలను అమలు చేయాలి.

## శ్రీ రంగమ్మ పేరంటాల అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**-దగ్గుపాటి కుటుంబ సభ్యులకు ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు**

**-ఆశీర్వచనాలు అందించిన వేదపండితులు**



**అనంతపురం, జులై 24 (క్విక్ టుడే న్యూస్) :** శ్రీ శ్రీ శ్రీ రంగమ్మ పేరంటాలు అమ్మవారు మహత్యం ఎంతో గొప్పదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలం తెల్లప్రోలు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రంగమ్మ పేరంటాల అమ్మవారిని నేడు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆయన సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి, కుమార్తె దగ్గుపాటి అశ్రీత, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. స్థానిక టిడిపి నాయకులు వుయ్యూరు కృష్ణారెడ్డి, వుయ్యూరు మురళీమోహన్ రెడ్డి, ధీరజ్ రెడ్డి, మనోజ్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, వేద పండితులు మేళతాళాలతో దగ్గుబాటి కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. పేరంటాల అమ్మవారికి ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు సారె అందించి మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు దగ్గుపాటి దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు పొట్లూరు హరికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అనంతపురం నియోజవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, అనురాధ ఎంటర్ప్రైజెస్ అధినేత ఆదినారాయణ, స్థానిక టిడిపి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూ మాఫియాకు చెక్ పెట్టిన టీడీపీ ప్రభుత్వం

**-ప్రజల భూములకు రక్షణగా ఈ ప్రభుత్వం ఉంటుంది**

**-ల్యాండ్ టైటలింగ్ బిల్లుకు శాసనసభ ఆమోదంపై దగ్గుపాటి హర్షం**

**-ఎన్నికల ముందు చెప్పినట్టుగానే చట్టప్రకారం ఈ బిల్లును రద్దు చేశాం**



**అనంతపురం జులై 24 (క్విక్ టుడే న్యూస్) :** జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల భూములను కాజేయడానికి తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేశామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శాసనసభలో ఏపీ ల్యాండ్ టైటలింగ్ రిపీల్ బిల్లు 2024ను మంత్రి అనగాని సత్యప్రసాద్ సభలో ప్రవేశపెట్టగా... సభ ఆమోదం తెలిపింది. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. ఒక ఆలోచన లేకుండా ఈ చట్టాన్ని తీసుకువచ్చారని విమర్శించారు. న్యాయవాదులు కూడా దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ వివాదాలు పెరిగి పోయాయని.. గత ఐదేళ్లలో అనేక భూఆక్రమణలు జరిగాయని విమర్శించారు. ఇప్పుడు ఈ యాక్ట్ ద్వారా ఒక మాఫియా వచ్చి ఉండేదని.. దానికి మా ప్రభుత్వం అధికారికంగా చెక్ పెట్టిందన్నారు. చాలా మందికి భూమి తరతరాలుగా వారసత్వం ప్రకారం వస్తోందన్నారు. భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తామని.. రాజముద్ర వేస్తామని.. సీఎం బొమ్మవేసి అప్పట్లో పాస్ పుస్తకాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ చట్టంలో ఉన్న పలు సెక్షన్‌లు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయన్నారు. అందుకే చంద్రబాబు ఎన్నికలకు ముందు ఈ చట్టాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారని.. చెప్పినట్టుగానే శాసనసభలో బిల్లు పెట్టి ఆమోదించారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## అనంతపురం నూతన ఎస్పీని కలిసిన పరిటాల శ్రీరామ్



**అనంతపురం ప్రతినిధి, జులై 24 (క్విక్ టుడే న్యూస్) :** అనంతపురం జిల్లా ఎస్పీ మురళీకృష్ణను ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన శ్రీరామ్ ఎస్పీ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరువురు పలు అంశాల గురించి చర్చించారు.

## టేక్రియాల్ 13వ వార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 24 (క్విక్ టుడే న్యూస్) :** కామారెడ్డి పట్టణంలోని టేక్రియాల్ 13వ, వార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, ప్రమాదకరమైన పెచ్చులు ఊడిపోయి ఉన్న ఇళ్లను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు అలాగే రోడ్ల గుంతలను మురి కాలువలను,ఎప్పటికప్పుడు శుభ్రత చేస్తూ ఉండాలని మంచినీటి సౌకర్యం ఉండేటట్టు చూడాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు పరిశుద్ధ నిర్వాహణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని ఆమె అన్నారు. జోన్ 1,జోన్ 2, గా మాస్ క్లీనింగ్ కొరకు పెట్టడం జరిగిందని చైర్పర్సన్ తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత వార్డ్ కౌన్సిలర్, శంకర్ రావు, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, అంజద్,సాయిబాబా, పంబరి శీను,రవి పటేల్, పందు శ్రీకాంత్,ఒడెం సందీప్, చిట్టిబాబు, సుంకరి శ్రీనివాస్ బొట్టు కుర్మా మహిపాల్, రాజేష్,కుర్మా మనోహర్, కొనింటి స్వామి,తదితరులు గ్రమస్థులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు మండల అధ్యక్షుడిగా రాము



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 24 (క్విక్ టుడే న్యూస్) :** కామారెడ్డి జిల్లా టెక్రియల్ గ్రామానికి చెందిన పెద్ద పోతున్నగారి రాము ను మండల మున్నూరు కాపు అధ్యక్షునిగా బుధవారం ఎన్నుకోవడం జరిగింది. అనంతరం రాము మాట్లాడుతూ.. మున్నూరు కాపుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కామారెడ్డి మండలాలలోని అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు వేస్తానని చెప్పారు. మున్నూరు కాపులో వెనుకబడిన వారు ఉన్నారో వారిని గుర్తించి తన వంతు సహాయం చేస్తానని తెలిపారు.

# అధికారులూ.. అప్రమత్తంగా ఉండండి

## రెవెన్యూ అధికారులను ఆదేశించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 24 (క్విక్ టుడే న్యూస్) :** కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బుధవారం వర్షాకాలంలో ప్రజలను అప్రమత్తం చేయడం, ధరణి, ల్యాండ్ ఆక్వేషన్, సీఎం గ్రీవెన్స్, డిస్టిక్ గ్రీవెన్స్, ప్రభుత్వ భూమి సంరక్షణ, అన్ని రకాల ధ్రువీకరణ పత్రాల జారీ, విపత్తు నిర్వహణ, తదితర రెవెన్యూ శాఖ సంబంధించిన అంశాలపై ఆర్డీవో స్థాయి నుండి డిప్యూటీ తాసిల్దార్ స్తాయి వరకు అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంటిన్యూగా వర్షాలు కురుస్తున్నందున వర్షాలతో జిల్లాలో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ముందస్తుగా ప్రజలను అప్రమత్తం



చేయాలని, మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎంపిఓలు, విద్యుత్తు, ఆర్డబ్ల్యూఎస్, వైద్య తదితర అన్ని శాఖల అధికారులతో మండల స్థాయి సమావేశం నిర్వహించి అధిక వర్షాలు, వరదల వలన ఏదైనా ఆపద సంభవించినప్పుడు సహాయం అందించడానికి మండల సాయి అధికారుల సిబ్బందిని సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న 3500కు పైగా ధరణి దరఖాస్తులను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని అన్నారు. భూమి కొలతల కోసం పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరగా కొలతలు కొలవాలని అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఆర్జీలను మరియు జిల్లాలో నిర్వహించిన ప్రజావాణిలో స్వీకరించిన ఆర్జీలను త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు.

## 27న నిజామాబాద్‌లో నిర్వహించే భూ సదస్సు జయప్రదం చేయండి

### కరపత్రాలు ఆవిష్కరించిన బిఎల్ ఎఫ్, రాష్ట్ర నాయకులు సిరిగాద సిద్దిరాములు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 24 (క్విక్ టుడే న్యూస్) :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జిల్లా ల్లో వివిధ గ్రామాల్లో నిరుపేద కుటుంబంలు అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు చేసుకొన్నా వారికి ఇందిరమ్మ ఇండ్లకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, పోడూ భూములకు పట్టాలు ఇవ్వాలని, తేదీ–27–7–2024,న శనివారంనాడు నిజామాబాదు జిల్లా కేంద్రం న్యూ అంబేద్కర్ భవనం లో జరిగే జిల్లా సదస్సు ను జయప్రదం చేయాలని ఈ రోజు కామారెడ్డి జిల్లా కేంద్రం లో బిఎల్ టీయూ, కార్యాలయంలో లో విలేకరుల సమావేశంలో బిఎల్ ఎఫ, రాష్ట్ర నాయకులు, బిఎల్ పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగాద సిద్దిరాములు మాట్లాడుతూ.. ఇప్పటికే ఉమ్మడి నిజామాబాదు, కామారెడ్డి జిల్లాలో అనేక సంవత్సరాల నుండి పేదల గుడిసెలు వేసుకొని, ఉట్టున్నా పూలే అంబేద్కర్ కాలనీ జంగం పల్లి నిజామాబాదు జిల్లా కేంద్రం లీ న్యూ కలెక్టర్ కార్యాలయం దగ్గర జానకంపేట్,సుందరయ్య కాలనీ తదితరులకు మాచా రెడ్డి, గాంధారి, చందురూ తదితర గ్రామాల్లో పొడవు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.భూమి లేని బహుజన శ్రామిక ప్రజలకు 5,ఎకరాల సాగు భూమి ని ప్రభుత్వం ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఈ ఉమ్మడి జిల్లా సదస్సులో సబ్బని లత బిఎల్ ఎఫ్, కే,శ్రీ నివాస్,అధ్యక్ష తన జరిగే ఉమ్మడి జిల్లా సదస్సు కు ముఖ్య అతిధి గా,జస్టిస్ చంద్రకూమర్,గౌరవ అతిధి గా,బిఎల్ ఎఫ్ చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్, వక్తలుగా, గాదగోని రవి,ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి, దండి వెంకట్ బిఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ యస్, సిద్దిరాములు, బిఎల్ ఎఫ్, రాష్ట్ర నాయకులు తదితరులు హాజరు అవుతారు, ఈ కార్యక్రమం ను కామారెడ్డి జిల్లా ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమం లో బిఎల్ ఎఫ రాష్ట్ర నాయకులు, యం,ఆంజనేయులు, బిఎల్ పి కామారెడ్డి జిల్లా నాయకులు, కర్రెవార్ నగేష్, గంగా మణి తదితరులు ఉన్నారు.

## బిజేపి మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలిగా శామకూర చిత్రలేఖ మధు ముదిరాజ్

### నియామకం పత్రం అందజేసిన బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్





**యాదాద్రి భువనగిరి, జూలై 24 (క్విక్ టుడే న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఏం) మండలంలోని కోరటికల్ గ్రామానికి చెందిన శామకూర చిత్రలేఖ మధు ముదిరాజు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపా అధ్యక్షురాలు గా నియమకం అయ్యారు.ఈ మేరకు మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర (బుల్లెట్ మాధురి) నియామక పత్రాన్ని విడుదల చేశారు.మంగళవారం చౌటుప్పల్ లో జరిగిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని శామకూర చిత్రలేఖ మధు ముదిరాజు అందుకున్నారు.ఈ సంధర్బంగా బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతు జిల్లాలో బిజేపి మహిళా మోర్చా బలోపితానికి కృషి చేయాలన్నారు.బిజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు గా ఎన్నికైన శామకూర చిత్రలేఖ మధు ముదిరాజ్ మాట్లాడుతు రాష్టంలో మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో గత బిఆర్ఎస్,నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు.బిజెపి మహిళా మోర్చ ఆధ్వర్యంలో జిల్లాలో మహిళా సమస్యలపై,వారి ఆర్థిక రాజకీయ ప్రయోజనాలపై త్వరలో కార్యాచరణ చేపడుతామని అన్నారు.నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ కి,బిజేపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర కి,బిజేపి ఆత్మకూరు (ఎం) మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ కి,జిల్లా ,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.జిల్లాలో బిజేపి, మహిళ మోర్చ బలోపితానికి కృషి చేస్తానని అన్నారు.

## రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న లక్కబత్తిని రవి

**ఆపరేషన్ నిమిత్తమై మహిళకు ఏ పాజిటివ్ రక్తం అందజేత**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 24 (క్విక్ టుడే న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న తస్లీమా బేగం (72) కి ఆపరేషన్ నిమిత్తమై ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం రక్తనిది కేంద్రాలలో లభించకపోవడంతో ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవి నీ సంప్రదించడంతో వెంటనే స్పందించి కామారెడ్డికి వచ్చి రక్తాన్ని అందజేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేయడమే కాకుండా,డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి కావాల్సిన ప్లేట్ లెట్స్ ని కూడా అందజేస్తూ ఆదర్శంగా నిలవడం జరుగుతుందన్నారు.రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని దానికి నిదర్శనమే రవి చేస్తున్న రక్తదాన కార్యక్రమాలు అన్నారు కుటుంబ సభ్యులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని రక్తదానం చేయాలనుకున్న వారు వారికి సంబంధించిన వివరాలను 9492874006 నెంబర్ కి తెలియజేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడడానికి రక్తదానం అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడడానికి రక్తదానం చేస్తూ ముందుకు వస్తూ ప్రాణాలను కాపాడుతున్న రవి కి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సదాశివనగర్‌లో నిర్వహించిన మాజీ జడ్పీటీసీ పడిగేలా రాజేశ్వరరావు**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 24 క్విక్ టుడే :** ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మధ్యన కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు నిర్వహించడం జరిగినది. కేటీఆర్ మరెన్నో పుట్టినరోజులు ఇలాగే జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్రానికి భవిష్యత్తులో ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నామని సదాశినగర్ మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు గారు అన్నారు మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథరెడ్డి గారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఉన్నత స్థానంలో నిలిపిన దార్శనికుడు శ్రీ కేటీఆర్ జన్మదినం సందర్భంగా పార్టీ కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసుకుని సంబరాలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఉమామహేశ్వరరావు, బీయారెస్ సీనియర్ నాయకుడు పోతుల లింగారెడ్డి, గంగారాజం, దినేష్, పోతుల రాజేందర్, బండి రాములు, సుద్దాల లింగం,నారెడ్డి రాజిరెడ్డి, సుతారి నరేష్ బండిమల్లయ్య పోసానిపేట గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పన్నాలకు జన్మదిన శుభాకాంక్షలు



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**–క్విక్ టుడే న్యూస్, పీర్జాదిగూడ**

# స్వీయ నియంత్రణతోనే ప్రమాదాల నివారణ

## ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత




**చెంగిచెర్ల, జూలై 24 (క్విక్ టుడే న్యూస్) :** డ్రైవర్లు స్వీయ నియంత్రణతోనే ప్రమాదాలను నివారించాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ప్రమాద రహిత వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతు నిర్లక్ష్యం డ్రైవింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని, డ్రైవర్ లు అప్రమత్తంగా విధులు నిర్వర్తించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. వర్షాకాలంలో వేగ నియంత్రణ చాలా ముఖ్యమని, మూలమలుపుల వద్ద ఓవర్ టేకింగ్ చేయవద్దని తెలిపారు. ప్రమాదరహిత డిపోగా చెంగిచెర్ల డిపోను తీర్చిదిద్దేందుకు ప్రతి డ్రైవర్ కృషి చేయాలని తెలిపారు. ఘట్ కేసర్ ఎస్సై జి నరసింహ్మా మాట్లాడుతు రోడ్డు ప్రమాదాలు జరుగకుండ ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మానసిక ప్రశాంతత లేకుండా, నిద్రలేమి తో విధులు నిర్వర్తించడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. నిర్లక్ష్యమే ప్రమాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని చెప్పారు. బస్సును నడిపే ముందు కండిషన్ తప్పకుండా తనిఖీ చేసుకోవాలని, రోడ్డుపై ఎక్కిన తర్వాత నిబంధన నిబంధనల ప్రకారమే డ్రైవింగ్ చేయాలని కోరారు. నగరంలో డ్రైవింగ్ చేయడం కష్టతరమైనప్పటికీ ఓపిక, సహనంతో డ్రైవింగ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమ, నిబంధనలను ఆర్టీసీ సిబ్బందికి వివరించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ (పర్సనల్) సత్యన్, సూపరిండెంట్ రత్నమ్మ, డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) అరుణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పీర్జాదిగూడలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**పీర్జాదిగూడ, జూలై 24 (క్విక్ టుడే న్యూస్) :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూధన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, పింగళి జోగిరెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, కిరణ్, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో నగర వనాన్ని పరిశీలించిన దేవినేని ధర్మతేజ

**కళ్యాణదుర్గం జులై 24 (క్విక్ టుడే న్యూస్) :** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని నగరవనాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మేనల్లుడు దేవినేని దర్మతేజ, ఫారెస్ట్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. నగరవనాన్ని పూర్తిగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

